క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భద్రాచలంఅర్బన్: విద్యుత్ తీగల మరమ్మతుల దృష్ట్యా నేడు(శనివారం) పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని సంబంధిత అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3 పట్టణంలోని కొరజ్రుల గుట్ట సబ్ స్టేషన్ పరిధిలో గల అయ్యప్ప కాలనీ, బ్రిడ్జి రోడ్ రెవెన్యూ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, ఏఎంసీ కాలనీ, భూపతిరావు కాలనీ, చర్ల రోడ్, ఇండస్ట్రియల్ ఏరియా, ఎమ్మెల్యే కాలనీ, ఎంపీ కాలనీ, భగవాన్దాస్ కాలనీ, జగదీష్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

పినపాక: కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యాలయాన్ని శుక్రవారం పార్టీ నాయకులు ఉడుముల లక్ష్మిరెడ్డి, అధ్యక్షుడు రామనాథం ప్రారంభించారు. ఇకనుంచి నూతన కార్యాలయంలోనే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల మండల అధ్యక్షుడిగా నరేష్



అశ్వాపురం: ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడిగా మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో నరేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపీటీసీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎంపీటీసీలు కమటం నరేష్, గాదె జయ, బేతం రామకృష్ణ, కొర్సా ముత్తయ్య, ఏనిక రవి, తుశ్లూరి గంగాభవాని, కొమరం చిట్టెమ్మ పాల్గొన్నారు.

సన్మానం



షబ్బీర్‌హుస్సేన్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

చంద్రుగొండ : మండలకేంద్రం చంద్రుగొండలో ప్రభుత్వ ఖాజీ మహ్మద్ షబ్బీర్ హుస్సేన్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, నాయకులు భోజ్యా నాయక్, సారేపల్లి శేఖర్, కృష్ణారెడ్డి, ఉప్పతల ఏడుకొండలు, ఉపసర్పంచ్ బాబురావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి అవార్డు, ప్రశంసా పత్రాలు..

గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారు చేసిన సేవలు ప్రతిభకు గాను ఈ మేరకు కొత్తగూడెం కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన వేడుకల్లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ప్రజాప్రతినిధులు, పలువురు అధికారుల చేతు మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

పినపాక: ఉత్తమ ఎంపీఓగా పినపాక మండల పరిషత్ అధికారి వెంకటేశ్వరరావు అవార్డు అందుకున్నారు.

భద్రాచలంఅర్బన్: గిరి బిడ్డల ఉన్నతే లక్ష్యంగా పనిచేస్తున్న భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు సేవలకు గాను ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు, ప్రశంసా పత్రం స్వీకరించారు.

దుమ్ముగూడెం: మండలంలో డిప్యూటీ సర్వేయర్ నవ్య, రికార్డు అసిస్టెంట్ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కొత్తూర పంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరావు, కంప్యూటర్ ఆపరేటర్ చంద్రకళ, అటవీశాఖ డీఆర్వో శోభన్ నాయక్, ఆయుర్వేద డాక్టర్ ఉషారాణి ప్రశంస పత్రాలు అందుకున్నారు.

మణుగూరు రూరల్ : మణుగూరు మండల తహసీల్దార్ వి.రాఘవరెడ్డి ఉత్తమ అధికారిగా అవార్డ్, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

దమ్మపేట: మండలంలోని మందలపల్లి గ్రామంలో లైన్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్న దుర్గాప్రసాద్ ప్రశంసా పత్రం అందుకున్నారు.



అశ్వారావుపేట: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, నాయకులు



భద్రాచలం అర్బన్: ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్..

గుండాల: జాతీయ జెండాతో ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు





బూర్గంపాడు: జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు..

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

● రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం భద్రాచలం, అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, కార్యాలయాలు, రాజకీయ పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ మేరకు భారత రాజ్యాంగ నిర్మాణానికి జరిగిన మహనీయుల కృషిని గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు. జాతీయ జెండాలను చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్





మణుగూరు రూరల్ : జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

గణతంత్ర సంబురం..



అశ్వాపురం: వేడుకల్లో మాట్లాడుతున్న భారజల కర్మాగారం జీఎం జగ్గారావు



అశ్వాపురంలో తహసీల్‌లో..



అన్నపురెడ్డిపల్లి: రాజాపురం జెడ్పీ పాఠశాలలో జెండా వందనం చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



పినపాక: తహసీల్‌లో..



జెండా వందనం చేస్తున్న డీఎస్పీ రాఘవేంద్రరావు



దమ్మపేట: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



భద్రాచలంటౌన్: జెండా వందనం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ తోట తిరుపతి, ఉద్యోగులు



చంద్రుగొండ : తహసీల్దార్ కార్యాలయంలో..



భద్రాచలం అర్బన్: లిటిల్‌ఫ్లవర్స్ పాఠశాలలో..



ములకలపల్లి : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పుల్లారావు



చర్ల రూరల్ : చర్ల ఆస్పత్రిలో..



చర్ల: తహసీల్దార్ కార్యాలయంలో..



దుమ్ముగూడెంలో..



గుండాల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రంగా



ఆళ్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



కరకగూడెం: పోలీస్ స్టేషన్‌లో..

బస్టాండ్‌ను ఆధునీకరిస్తాం..

● ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే

చంద్రుగొండ : మండలకేంద్రం చంద్రుగొండలోని ఆర్టీసీ బస్టాండ్‌ను అన్నిరకాలుగా ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. బస్టాండ్‌ను ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలు నెలకొన్నాయని స్థానికులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఆయన ప్రత్యేకంగా సందర్శించారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, విద్యుత్ సదుపాయం లేదని, ఎలాంత్రి శుభ్రత పాటించకపోవడంతో బస్టాండ్ శిథిలావస్థకు చేరడంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ సెక్రటరీ పట్టించుకోవడం లేదని పలువురు చేసిన ఫిర్యాదుపై ఎమ్మెల్యే పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడారు. సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బస్టాండ్ పరిస్థితిపై ప్రశ్నించారు. నిధుల విడుదల చేసేందుకు తాను కృషి చేస్తానని సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ పార్వతి, నాయకులు భోజ్యా నాయక్,, సారేపల్లి శేఖర్, ఉప్పతల ఏడుకొండలు, కృష్ణారెడ్డి, కొదుమూరి దయాకర్‌రావు, బొర్రా సురేష్, దారం గోవిందరెడ్డి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

పరిధి దాటి ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు

చర్ల: ప్రతి ఒక్కరూ తమ పరిధి తెలుసుకోవాలని, పరిధి దాటి ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని చర్ల సీఐ బి.రాజగోపాల్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వారి వృత్తికి వన్నె తెచ్చేలా మాత్రమే పని చేయాలే తప్ప ఇతరుల మనోభావాల్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. రాత్రి సమయాల్లో నిత్యం పోలీసుల గస్తీ ఉంటుందని, అవసరం ఉంటేనే బయటికి రావాలన్నారు. ప్రతీ ఒక్కరి కదలిక పైనా పోలీస్‌శాఖ దృష్టి సారించిందని ఎవ్వరూ కూడా అనవసర విషయాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సైలు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాజగోపాల్

మెరుగైన పరిహారం అందించాలి



రైతులతో మాట్లాడుతున్న అధికారులు

అశ్వారావుపేట: అంకమ్మ చెరువు వరదకాలువ నిర్మాణంలో సాగుభూములు కోల్పోయిన వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని నిర్వాసిత రైతులు డిమాండ్ చేశారు. మండలపరిధిలోని మల్లాయిగూడెం గ్రామంలో నిర్వాసిత రైతులను ఇరిగేషన్ ఈఈ సురేష్ కుమార్ శుక్రవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా భూసేకరణ సమయంలో నిర్ణయించినట్టుగా ఎకరాకు రూ.1.35లక్షలు తీసుకోవాలని కోరారు. దానికి రైతులు అంగీకరించకుండా ఎకరాకు రూ.8లక్షలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో డీఈఈ ఎల్ కృష్ణ, ఏఈఈ కే కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు, నాయకులు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్న ఆదివాసీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీఎస్ఏటీఎఫ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఆదివాసీ ఉపాధ్యాయులు, నిరుద్యోగ ఉపాధ్యాయ నియామకాలు, పదోన్నతులను జీఓ నెం.3 ప్రకారం చేపట్టి, జీఓకి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఆదివాసీ రైతులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోకాళ్ల శ్రీనివాసరావు, రవి, ఆనందరావు, రమేష్, విజయబాబు, భాస్కరరావు, ప్రభాకర్‌రావు, కమలాకర్, మోహన్‌రావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దుమ్ముగూడెం : మండలంలోని చిన్ననల్లబల్లి గ్రామానికి చెందిన తెల్లం అర్జున్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. అనంతరం రూ.11 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెల్లం హరికృష్ణ, కనుబుద్దిదేవా, సరియం వీర్రాజు, కాక రాజు, వాసు,జయరాజు, కుంజా అర్జున్, రాధాకృష్ణ, సాయి, శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం

● ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: క్రీడలతోనే శారీరక దారుఢ్యం, మానసిక వికాసం వృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సారపాకలోని బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో సారపాక బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవుట్ డోర్ బ్యాట్మింటన్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. క్రీడలతో స్నేహ బంధాలు బలపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సారపాక బ్యాట్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

వితరణలు..

బాలవెలుగు పాఠశాలకు ఇన్వర్టర్..

మణుగూరు రూరల్ : మండలంలోని సంతోష్‌నగర్ బాలవెలుగు(శ్రీవిద్యాభ్యాస) పాఠశాలకు సింగరేణి అధికారి ఎ.వెంకటేశ్వరరెడ్డి అందించిన రూ.20 వేల ఇన్వర్టర్‌ను, ఉద్యోగుల సహకారంతో 50 కేజీల బియ్యాన్ని ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సుమతి శుక్రవారం అందజేశారు. అశ్వాపురం మండలంలోని ఆరీఫా అండ్ రోష్నీ వృద్ధాశ్రమానికి సింగరేణి ఉద్యోగులు 75కిలోల బియ్యాన్ని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవ కార్యదర్శి షాకీరా రవూఫ్, ఆపరేటర్లు ఎం సురేష్, ఎస్ కుమారస్వామి, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా, లేడీస్ క్లబ్ సభ్యులు వీసం రమా, కవిత, భాస్కరి, లక్ష్మీ స్వర్ణ, లక్ష్మీ, శోభ, సరిత, శ్రీదేవి, సేవా సభ్యులు జమీల, సంధ్య, మాధవి, పద్మావతి, శోభ, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, కళావతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు రూరల్ : ఇన్వర్టర్, బియ్యం అందజేస్తున్న ఏరియా సేవా అధ్యక్షురాలు సుమతి

చిన్నారులకు ఆట వస్తువులు, పండ్లు, స్వీట్లు..

బూర్గంపాడు: మండలంలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీలోని దేవయ్యగుంపునకు చెందిన వలస ఆదివాసీ చిన్నారులకు శుక్రవారం లక్ష్మీపురానికి చెందిన రాజ్యలక్ష్మీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఆటవస్తువులు, పండ్లు, స్వీట్లు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలం దివాకర్‌రెడ్డి, పేరం సంజీవరెడ్డి, సీహెచ్ జగదీష్, దుగ్గి శ్రీనివాస్‌రెడ్డి, యు.బాలశేఖర్‌రెడ్డి, ఆవుల పవన్‌కుమార్‌రెడ్డి, బిజ్జం అంజిరెడ్డి, సోము నీరజ్‌రెడ్డి, మడకం రాజా తదతరులు పాల్గొన్నారు.

ములకలపల్లి : స్థానిక శ్రీసరస్వతి శిశుమందిర్ ఆవాస విద్యాలయానికి కస్తూరి ఫౌండేషన్ సహకారంతో పుష్పాల చందర్‌రావు దేశ నాయకుల చిత్రపటాలను వితరణగా అందజేశారు. ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, మండల ప్రముఖులు బత్తుల అంజి, బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, పద్దం బుజ్జి, శనగపాటి రవి, తిరుపతిరెడ్డి, తాండ్ర ప్రభాకర్‌రావు, ప్రధానాచార్యులు జగన్, సాయి, సన్ని తదితరులు పాల్గొన్నారు.



బూర్గంపాడు: బహుమతులు అందుకున్న చిన్నారులతో జెడ్పీటీసీ తదితరులు



ములకలపల్లి : నాయకుల చిత్రపటాలు అందజేత..